# నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ బుధవారం 1-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక:133 పేజీలు:6 వెల: రూ.1/-


## పార్లమెంటుకు ఆర్థిక సర్వేను సమర్పించిన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ, జనవరి 31:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఇవాళ పార్లమెంటులో ఆర్థికసర్వేను ప్రవేశపెట్టారు.

ఇవాళ ఉదయం 11 గంటలకు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకాగానే ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక ప్రసంగం చేశారు.

అనంతరం నిర్మలాసీతారామన్ ఆర్థిక సర్వేను పార్లమెంటుకు సమర్పించారు. కాగా, బుధవారం ఆమె ఉభయసభల్లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

ఆర్థిక సర్వే అనేది చాలా ముఖ్యమైన నివేదిక. ఇది గత సంవత్సర ఖాతాలను, వచ్చే సంవత్సరానికి సంబంధించిన సలహాలు, పరిష్కారాలను గురించి ప్రస్తావిస్తుంది.

ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు పర్యవేక్షణలో ప్రతి ఏటా దీన్ని రూపొందిస్తారు. ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో సమర్పించిన అనంతరం విలేకరుల సమావేశంలో మీడియా అడిగే ప్రశ్నలకు కూడా ముఖ్య ఆర్థిక సలహాదారు సమాధానాలు ఇస్తారు

## న్యూయార్క్ సిటీ మేయర్‌తో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి భేటీ



హైదరాబాద్, జనవరి 31:నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గుడ్ విల్ లో భాగంగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా న్యూయార్క్ సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్ తో మంగళవారం భేటీ అయ్యారు. జాతిపిత మహాత్మా గాంధీ జనవరి 30న 75వ వర్థంతి సందర్భంగా న్యూయార్క్ సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి న్యూయార్క్ సిటీ హాల్ లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూయార్క్ సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్ మాట్లాడుతూ? హైదరాబాద్ నగరం పురాతన కాలం నుండి నేటికి ప్రసిద్ధి చెందడంపై హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం రోజురోజుకు గ్లోబల్ సిటీ గా రూపాంతరం చెందుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందుతుందన్నారు.

ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ? హైదరాబాద్ నగరం సిస్టర్ సిటీ రిలేషన్ షిప్ ద్వారా భౌతికంగా అభివృద్ధి చెందిన సిటీలతో పరస్పర సహకారం, బిజినెస్ లో అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఇంతకుముందు కాలిఫోర్నియా సిటీ హైదరాబాద్ నగరంతో సిస్టర్ సిటీ రిలేషన్ షిప్ ఎం.ఓ.యు ఒప్పందం చేసుకొని ఇరు నగరాలకు సంబంధించిన సంస్కృతి, అకాడమీ పరంగా, పరస్పర అవకాశాలపై సహాయం తీసుకుంటున్నట్లు తెలిపారు. న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఏప్రిల్ 30లోపు హైదరాబాద్ నగరానికి విచ్చేసి హైదరాబాద్ నగరాన్ని వీక్షించాలని, ఇక్కడ అభివృద్ధి చెందిన ప్రదేశాలను, సిస్టర్ సిటీ రిలేషన్ షిప్ లో భాగంగా చేసుకున్న ఎం.ఓ.యు ప్రకారం టెక్నాలజీ, ఇతర పరస్పర మార్పిడి ఒప్పందం చేసుకోవాలని గద్వాల్ విజయలక్ష్మి న్యూయార్క్ మేయర్ ను కోరారు.

## ఐపిసి అనంతపురం జిల్లా ఐటీవి భాగం అధ్యక్షుడిగా శాంత్ కుమార్

హైదరాబాద్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఐటి విభాగం అనంతపూర్ జిల్లా అధ్యక్షుడిగా బి.శాంతకుమార్ నియమితులయ్యారు. ఎంటెక్ విద్యాభ్యాసం చేసి సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్న శాంతి కుమార్ ఐపీసీ పంచసూత్రాలైన 1.మాతృ ప్రేమతో పరిపాలన 2.ప్రతి మనిషికి విద్య వైద్యం ఉచితం 3.భారతదేశం మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం 4.మత సామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం 5.మానవసేవే మాధవసేవ లకు ఆకర్షితుడై ఐపీసీ పార్టీలో చేరినట్టు శాంతి కుమార్ తెలిపారు ఐటి విభాగం తరఫున పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఐపీసీ ఐటి విభాగం అధ్యక్షుల ను నియమించి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఐపీసీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ గారు పార్టీ కండువాతో శాంతి కుమార్ కి స్వాగతం పలికారు జిల్లా ఐపీసీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మారుతి మాట్లాడుతూ త్వరలోనే జిల్లాలో అన్ని నియోజకవర్గాలను పర్యటించి యువజన విభాగ కమిటీలను ఏర్పరిచి రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చి పోటీలో అభ్యర్థులను నిలబెట్టుకున్నట్టు తెలిపారు జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ మాట్లాడుతూ భావ సారూప్యం కలిగిన పార్టీలతో కలిసి ఎన్నికల బరిలో ఉంటామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ఇన్చార్జ్ రవికుమార్ కంబదూరు మండల కన్వీనర్ సాగర్ ఆఫీస్ ఇంచార్జ్ శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యం లో అవగాహన పోటీలు

నిజామాబాద్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నెహ్రూ యువ కేంద్రం నిజామాబాద్ జిల్లా యూత్ ఆఫీసర్ బెల్లాల్ శైలీ ఆద్వర్యంలో జాతీయ స్థాయిలో 18 సం.ల నుండి 25 సం.ల యువ జనులకు" జాతీయ యువ పార్ల మెంట్ ఫెస్టివల్ 2023. "తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11 జిల్లాల వారికోసం వివిధ అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో పోటీలు నిర్వహించారు. ఇందులో 50 మంది యువతీ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.సామాజిక మాధ్యమాలు - యువత అవగాహన,ఆరోగ్యం - క్రీడలు,నైపణ్యాభివృద్ధి,అనే అంశాలపై యువత ఉత్సహంగా, ఆత్మ విశ్వాసంతో పాల్గొని వారి యొక్క అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేత లు గా ప్రముఖ సైకాలజిస్టు, లైఫ్ కోచ్ టి. కేశవ్ కుమార్, ఆకాశవాణి కేంద్రం అధికారి మోహన్ దాస్మాజీ,పిఆర్.డిపార్ట్మెంట్ ఈఈ.బి. వినయ్ కుమార్ జిల్లా ఐటిఓ ,హర్ష రాథోడ్, డా. రవీందర్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రం ఆఫీసర్ తెలంగాణ యూనివర్సిటీ వ్యవహరించారు.

### చరిత్రలో నేటినిజం



[illegible]

( ఫిబ్రవరి 1 అజయ్ జడేజా పుట్టిన రోజు..)



-రాధశ్రీ సెల్:9494481210

## పేరే మారింది.. డీఎన్ఏ మారలే : బీఆర్ఎస్ పేరు మార్పుపై కేటీఆర్

కరీంనగర్ జనవరి 31(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ పేరే మారిందని, డీఎన్ఏ మారలేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట బీఆర్ఎస్ పార్టీ పబ్లిక్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ఎంపీగా బండి సంజయ్, ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలంటూ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎంపీగా నాలుగున్నరేళ్లలో బండి సంజయ్, 14ఏళ్లలో ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఏం చేశారో దమ్ముంటే చెప్పాలి. తెల్లారిలేస్తే చిల్లర మాటలు మాట్లాడడం కాదు. చేతనైన మాకంటే రెండు మంచి పనులు ఎక్కువ చేసి మనసు గెలుచుకో. హుజూరాబాద్‌కు ఓ మెడికల్ కాలేజీ తీసుకురా.. సన్మానం చేస్తాం. చేతనైతే నవోదయ, ట్రిపుల్ ఐటీ తీసుకురా.. ఇవేవి చేతకాదు. తెల్లవారి లేస్తే మతం పేరిట చిచ్చుపెట్టుట్ల సిద్ధహస్తులు' అంటూ ధ్వజమెత్తారు.



### మన పార్టీ అంటే.. భారత్ రాష్ట్ర సమితి

'మన తెలంగాణ పార్టీ అంటే.. భారత్ రాష్ట్ర సమితి తప్పా.. గుజరాత్ పార్టీలు కాదు. గుజరాత్ వాళ్లకు గులామ్ చేసుడు బండి సంజయ్‌కి షోకుగా ఉండవచ్చు. వాళ్లకు గులామ్‌గిరి చేయాల్సిన అవసరం రేషంగల్ల కరీంనగర్ బిడ్డలకు లేదు. వాళ్లకు చేతకాదు. బీఆర్ఎస్ పార్టీ పేరు మారింది. మహారాష్ట్ర, కర్నాటకలో గులాబీ జెండా, నేత దమ్మును చూపించాల్సింది అవసరం ఉంది. అందుకే పేరు మారింది. పేరు మారింది కానీ డీఎన్ఏ మారలేదు. పేరు మారింది కానీ నాయకుడు మారలేదు. పేరు మారింది కానీ జెండా, ఎజెండా మారలే. తెలంగాణ విషయంలో దేవుడితో కొట్లాడెదే మన ఎజెండా' అని స్పష్టం చేశారు.

### మళ్లీ వస్తరు ఆగమై పోవద్దు..

'కేసీఆర్ పాలన అరిష్టం అంటున్నరు. నేను అడుగుతున్న ఎవరి పాలన అరిష్టం. రైతుబంధు కింద 65లక్షల మంది రైతులకు రూ.65వేలకోట్లు వారి ఖాతాల్లో వేసిన కేసీఆర్ పాలన అరిష్టమా?.. 700 మంది రైతులను సంపిన మోదీ పాలన అరిష్టమా? హుజూరాబాద్ రైతులు ఆలోచన చేయాలి.

కేసీఆర్ కిట్, ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేసిన కేసీఆర్ పాలన అరిష్టమా ఆలోచన చేయాలి. జిల్లాకో మెడికల్ కాలేజీ పెడుతున్న కేసీఆర్ పాలన అరిష్టమా? రాష్ట్రానికి ఇప్పటి వరకు ఒక్క విద్యాసంస్థ ఇవ్వని మోదీ దిక్కుమాలిన పాలన అరిష్టమా? రూ.700 పింఛన్ ఇచ్చే గుజరాత్ పాలన కావాలా? రూ.2వేల పెన్షన్ ఇచ్చే తెలంగాణ ప్రభుత్వం పాలన కావాలా? మళ్లీ వస్తరు ఆగమ్ కావద్దు.

సాదుకుంటరో సంపుకుంటరో.. బీదమొఖం పెట్టుడు.. ఏడిసినట్టు చేసుడు.. గులుగుడు మళ్లీ చేస్తే వాటికి పడిపోవద్దు.

గందరగోళమై పోతరం, ఆగమైతరు. హుజూరాబాద్‌లో మొన్న జరిగిన పొరపాటు.. భవిష్యత్‌లో మళ్లీ జరుగద్దు. మళ్లీ హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగిరేవిధంగా ఒక కసితో కౌశిక్‌రెడ్డి నేతృత్వంలో బ్రహ్మండంగా అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం. స్టేడియాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తాం. హుజూరాబాద్‌లో ఇంకా చాలా పని ఉన్నది. హుజూరాబాద్‌లో అవకాశం ఇస్తే అన్నీ పూర్తి చేస్తాం' అని కేటీఆర్ అన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 31:క్రిస్టియన్ మైనారిటీలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నారాయణగూడ చర్చిలో యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ సమావేశంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐక్యతతోనే అభివృద్ధి సాధించగలం అనే విషయాన్ని గుర్తించి రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనార్టీలు అంతా ఒకటి కావాల్సిన అవసరం ఉందన్నారు.




అన్ని జిల్లాలు, మండలాలవారీగా కమిటీలను ఏర్పాటు చేసుకొంటే సమస్యలను పరిష్కరించుకొనే అవకాశం ఉ ంటుందని, ఈ కమిటీల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారికి అందించవచ్చున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా అమలుకావడం లేదన్నారు. క్రిస్టియన్ల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించే విధంగా ఉప్పల్ భగాయత్‌లో రెండెకరాలు, రూ.10కోట్ల క్రిస్టియన్ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచు పెండ్లి కోసం షాదీ ముబారక్ కిందట రూ.1,00,116 ఆర్థిక సహాయం, విదేశాల్లో ఉన్నత విద్య కోసం రూ.20లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని చెప్పారు. దేశంలో అనేక చోట్ల కులాలు, మతాల పేరుతో రాజకీయాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో అలాంటి వాటికి చోటుండదని స్పష్టం చేశారు. శాంతిభద్రతల నిర్వహణలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఐక్యతతో ఉండి అభివృద్ధిని సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ముఠా గోపాల్, ప్రతినిధులు జోయెల్, రిచర్డ్, సురేష్ మనోహరన్, ఆశీర్వాదం, పురుషోత్తం, అనిల్ కుమార్, హేమలత, స్రవంతి, క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ ఏఓ సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్ జనవరి 31 (ఎ...తిబిజీఎ నినీ..2క్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 15 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉ త్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల కలెక్టర్ భారతి హ్పాళికెరిని మహిళా శిశు సంక్షేమశాఖ స్పెషల్ సెక్రెటరీగా నియమించింది. హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతును నిజామాబాద్‌కు బదిలీ చేసింది. అమయ్‌కుమార్‌ను మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.ఆదిలాబాద్ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను హన్మకొండకు, కుమ్రంభీం కలెక్టర్ రాహుల్ రాజ్‌ను ఆదిలాబాద్ కలెక్టర్‌గా పంపింది. నారాయణరెడ్డిని వికారాబాద్ కలెక్టర్‌గా, వనపర్తి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాను కుమ్రంభీం ఆసిఫాబాద్‌కు, మెదక్ కలెక్టర్ ఎస్ వెంకట్రావును సూర్యాపేట కలెక్టర్‌గా, ఎస్ హరీశ్‌రాను రంగారెడ్డి, రాజశ్రీ షాను మెదక్ కలెక్టర్‌గా నియమించింది. మహబూబ్‌నగర్ అడిషనల్ కలెక్టర్ తేజ ఎస్ పవార్ వనపర్తి కలెక్టర్‌గా, ఉట్నూరు ఐటీడీఏ పీవో క్రాంతి వరుణ్‌రెడ్డి నిర్మల్ కలెక్టర్‌గా, కరీంనగర్ కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు జగిత్యాల కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల..

### -పరీక్షల తేదీలు ప్రకటించిన టీఎస్‌పీఎస్‌సీ

హైదరాబాద్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. వచ్చే జూన్ నెలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జూన్ 5 నుంచి 12 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నది. అందులో 11వ తేదీ ఆదివారం కాబట్టి ఆ రోజు పరీక్ష ఉండదని వెల్లడించింది.గ్రూప్-1 మెయిన్ పరీక్షలు ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో జరుగుతాయని టీఎస్‌పీఎస్‌సీ తెలిపింది. జనరల్ ఇంగ్లిష్ పేపర్ మినహా మిగతా అన్ని పేపర్‌లకు అభ్యర్థులు తాము ఎంచుకున్న భాషలో పరీక్ష రాసుకోవచ్చని పేర్కొంది. కాగా, గత ఏడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,86,051 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు.అయితే, గ్రూప్-1 ద్వారా మొత్తం 503 పోస్టులను భర్తీ చేయనున్న టీఎస్‌పీఎస్‌సీ ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్‌కు తీసుకుంది. అంటే ప్రిలిమ్స్‌కు హాజరైన వారి నుంచి 25,150 మంది అభ్యర్థులను మెయిన్స్ పరీక్షకు ఎంపిక చేసింది.కాగా, టీఎస్‌పీఎస్‌సీ షెడ్యూల్ ప్రకారం.. జూన్ 5న జనరల్ ఇంగ్లిష్ (అర్హత పరీక్ష), జూన్ 6న జనరల్ ఎస్సే (పేపర్-1), జూన్ 7న హిస్టరీ, కల్చర్ అండ్ జాగ్రఫీ (పేపర్-2), జూన్ 8న ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్ (పేపర్-3), జూన్ 9న ఎకానమీ అండ్ డెవలప్‌మెట్ (పేపర్-4), జూన్ 10న సైన్స్ ఉ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ (పేపర్-5), జూన్ 12న తెలంగాణ ఉద్యమం అండ్ రాష్ట్ర ఆవిర్భావం (పేపర్-6) అంశాలపై పరీక్షలు జరగనున్నాయి.

## శారదా విద్యాలయలో క్రీడామైదానం ప్రారంభం

### – క్రికెట్ అభిమానుల కోసం ప్రత్యేకంగా ఐదు నెట్స్ ఏర్పాటు



హైదరాబాద్, జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కెజీ నుంచి పీజీ వరకూ వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్న శారదా విద్యాలయ శతాబ్ది ఉత్సవాలు ఇటీవల ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న వేడుకలలో విశిష్ట వ్యక్తులు పాల్గొనడంతో పాటుగా ఈ విద్యాలయంతో తమకున్న అనుబంధాలను తెలుపుతూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతున్నారు. దీనిలో భాగంగా మంగళవారం నిర్వహించిన వేడుకలలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ,ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, తెలంగాణా రాష్ట్ర యువజన వ్యవహారాలు, పర్యాటక, సాంస్కతిక శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, ఐఏఎస్, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్రీడా మైదానాన్ని సైతం ప్రారంభించారు. దీనితో పాటుగా క్రికెట్ అభిమానుల కోసం ఐదు నెట్స్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటితో పాటుగా బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, అథ్లెటిక్స్, స్పోర్ట్స్ ఏర్పాట్లను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ప్రారంభోత్సవానికి గౌరవ అతిథులుగా పూర్వ భారత క్రికెట్ జట్టు టెస్ట్ క్రికెటర్ వెంకటపతి రాజు, ఏంజెల్ ఇన్వెస్టర్ మరియు నోహ్ సాఫ్ట్ వ్యవస్థాపకులు మైనేని పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శారదా విద్యాలయ ట్రస్టీ, సింథోకెమ్ ల్యాబ్స్ ఛైర్మన్ జయంత్ ఠాగోర్, శారదా విద్యాలయ సెక్రటరీ రామ్ మాదిరెడ్డి, కరస్పాండెంట్ జ్యోత్స్న అంగారా సైతం పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్‌లో గవర్నర్ ప్రసంగంపై సస్పెన్స్‌కు తెర

### -ఉభయ సభల్లో ప్రసంగించేందుకు రావాల్సిందిగా గవర్నర్‌ను ఆహ్వానం

### -రాజ్‌భవన్‌కు వెళ్లిన శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణ బడ్జెట్‌లో గవర్నర్ ప్రసంగంపై సస్పెన్స్‌కు తెరపడింది. ఎట్టకేలకు చాలా గ్యాప్ తర్వాత రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఇతర అధికారులు రాజ్‌భవన్‌కు వెళ్లారు. బడ్జెట్ ప్రతిపాదనకు అనుమతి ఇవ్వాలని గవర్నర్?ను కోరారు. ఉభయ సభల్లో ప్రసంగించేందుకు రావాల్సిందిగా గవర్నర్‌ను ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల దృష్ట్యా గవర్నర్?కు స్వీట్ కాపీని మంత్రి అందజేశారు. కాగా పెండింగ్ బిల్లుపై చర్చకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. కాగా రాజ్‌భవన్ ప్రగతిభవన్ మధ్య దూరం పెరుగుతూ వస్తున్న క్రమంలో ఇలాంటి పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. కాగా గతంలో రెండుసార్లు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం లేకుండానే తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సారి కూడా గవర్నర్ ప్రసంగం లేకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని అనుకున్న ప్రభుత్వం మనసు మార్చుకుని.. బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ఉంటుందని ప్రకటించింది. తదనుగుణంగానే గవర్నర్‌ను మంత్రి ఆహ్వానించారు.

వాస్తవానికి ఫిబ్రవరి 3న బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆమోదం తెలపాల్సి ఉన్నందున అనుమతి కోరుతూ ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ పంపింది. అయితే గవర్నర్ తమిళిసై మాత్రం అనుమతి తెలపలేదు. రాజ్‌భవన్ నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సోమవారం హైకోర్టు ([illegible])లో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తరఫున వాదించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవేను రంగంలోకి దించింది. ప్రజాపద్దును శాసనసభలో ప్రవేశపెట్టేందుకు తక్షణమే అనుమతించేలా గవర్నర్‌కు ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరనున్నారు. కానీ అనూహ్యంగా హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

## సచివాలయ భద్రత పై సి.ఎస్ ఉన్నతస్థాయి సమావేశం



హైదరాబాద్, జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );:: ఫిబ్రవరి 17 వతేదీన ప్రారంభించే నూతన డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయం భవన సముదాయం లో భద్రతా ఏర్పాట్లు, ఫిబ్రవరి 11 న జరుగనున్న ఫార్ములా ఈ-రేసింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన నేడు బిఆర్కేఆర్ భవన్ లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. డీజీపీ అంజనీ కుమార్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, ఎస్పీఎఫ్ డీజీ ఉమేష్ ష్రాఫ్, అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగి రెడ్డి, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ అనిల్ కుమార్, ఈ.ఎన్.సి గణపతి రెడ్డి లతోపాటు వివిధ శాఖల ఉ న్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

-ఫిబ్రవరి 11 న జరుగనున్న అత్యంత ప్రతిష్టాత్మక ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ సందర్భంగా తెలుగుతల్లి ఫ్లయ్ ఓవర్ నుండి ఖైరతాబాద్ ఫ్లయ్ ఓవర్ వరకు, మింట్ కాంపౌండ్ నుండి ఐ-మాక్స్ వరకు రోడ్ లను ఫిబ్రవరి 5 వతేదీ నుండి ట్రాఫిక్ మూసివేయడం జరుగుతుంది.

-ప్రత్యామ్నాయ మార్గాలపై నగరవాసులకు అవగాహన కల్పించాలి.

-ఫార్ములా ఈ-రేస్ సందర్భంగా సచివాలయ పనులకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు.

-ఫిబ్రవరి 17 వ తేదీన ప్రారంభియించుకోనున్న డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయానికి విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయం.

-పోలీస్ శాఖ, రోడ్లుభవనాలు, జీఏడీ, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఐటి తదితరశాఖలు సమన్వయంతో పనిచేయాలి.

-3 కంపెనీల తెలంగాణ స్పెషల్ పోలీస్, 300 సిటీ పోలీస్ అధికారులతో భద్రతా ఏర్పాట్లు.

-సిటీ ట్రాఫిక్ విభాగం నుండి 22 ట్రాఫిక్ అధికారుల కెటాయింపు.

-భద్రతా పరమైన పరికరాలైన బ్యాగేజ్ స్కానర్లు, వెహికిల్ స్కానర్లు, బాడీ స్కానర్లు, ఇతర పరికరాలను సమకూర్చుకోవాలని నిర్ణయం.

-మొత్తం 28 ఎకరాల లో మొత్తం 9.42 చ.ఆ. విస్తీర్ణంలో నిర్మించిన ఈ నూతన సచివాలయంలో 560 కార్లు, 900 లకు పైగా ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు సదుపాయం.

-సచివాలయం చుట్టూ ఆరు సెంట్రీ పోస్టుల ఏర్పాటు.

-300 సీసీ టీవీ లద్వారా భద్రతా పర్యవేక్షణ.

-సీసీ టివి లతో పాటు ఇతర భద్రతా పరమైన చర్యల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

-ఆధునాతన కార్పొరేట్ కార్యాలయాల మాదిరిగా సచివాలయంలోకి వచ్చి వెళ్లే సందర్శకులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులతో కూడిన మానిటరింగ్.

-34 సిబ్బంది తో రెండు ఫైర్ ఇంజన్ల ఏర్పాటు.

-సచివాలయ భవనం లో ఫైర్ సెఫిటీ ఏర్పాట్లు.

-దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు.

-6 వ అంతస్తు మినహా అన్ని అంతస్తులకు సందర్శకులకు పరిమితమైన అనుమతి.

-ఇప్పటికే జలమండలి ద్వారా నీటి సరఫరా ఏర్పాటు. సీవరేజ్ పనుల పురోగతి.

## గవర్నర్ ప్రసంగంపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు తరహాలో తెలంగాణ లో గవర్నర్ ప్రసంగం జరిగే అవకాశం లేదన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం, గవర్నర్ మధ్య వివాదం సర్దుకుంటుందని ముందే చెప్పానని అన్నారు. తన కుమారుడి పోటీపై నిర్ణయం అధిష్టానం చూసుకుంటుందని గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కు జాతీయ స్థాయిలో ఆదరణ ఉంటుందని చెప్పారు. కొన్ని రాష్ట్రాల్లో రాజకీయ శూన్యత ఉందని, వామపక్షాల పొత్తు కలిసి వస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య పంచాయితీలు లేవని ఆయన పేర్కొన్నారు. తనకు మంత్రి జగదీష్‌రెడ్డి తో ఎలాంటి విభేదాలు లేవని గుత్తా కొట్టిపారేశారు.

# పోలీస్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన ఐక్యవేదిక నాయకులు




ఖమ్మం, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): మంగళవారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు పోలీస్ కమిషనర్ ని కలిసి ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాకు ఇచ్చిన లెటర్ ను పోలీస్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది. ఆ లెటర్లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడిలో ప్రధాన ముద్దాయి అయినా కర్నాటి భాను ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని సూచించారు. ఈ విషయంపై పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల్లో నిందితుడిని అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, గుంతేటి వీరభద్రం, బానోత్ బద్రు నాయక్, పెరుగు వెంకటరమణ యాదవ్, నకరికంటి సంజీవరావు, ఎస్.కె నజీమా,లిక్కి కృష్ణారావు యాదవ్, దాసరి శ్రీనివాస్, రావుల వెంకటేశ్వరరావు,ఉపేంద్ర నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రమ్య, గోపాల్, నవున్ పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ ఆమోదం ఇవ్వలేదనటం సిగ్గు చేటు

## -సర్కారు కోర్టుకెక్కడం యావత్ ప్రభుత్వ యంత్రాంగానికే తలవంపు

## - బీజేపీ నాయకురాలు విజయశాంతి

హైదరాబాద్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ) : రాజ్యాంగంపై, చట్టపరమైన విధులపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఏపాటి గౌరవం ఉందో... బడ్జెట్ సమావేశాల విషయంలో ఆయన అనుసరించిన వ్యవహారశైలితో బాగా అర్థమైందంటూ బీజేపీ నాయకురాలు విజయశాంతి చెప్పారు. బడ్జెట్ సమావేశాలకు గవర్నర్ ఆమోదం ఇవ్వలేదంటూ సర్కారు కోర్టుకెక్కడం యావత్ ప్రభుత్వ యంత్రాంగానికే తలవంపుల్లాంటిదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ఆమోదముద్ర వేసేందుకు గవర్నర్ సిద్ధంగా ఉన్నారు కాబట్టే, తమ ప్రసంగానికి సంబంధించిన వివరాల కోసం అడిగారని విజయశాంతి(ఎతితీజీఎజీ బప్త్రజీనిబి ప్తతి) వెనకేసుకొచ్చారు. అయితే కేసీఆర్ ప్రభుత్వం స్పందించకుండా ఎప్పటిలాగే గవర్నర్ గారిని మరోసారి అవమానించాలని భావించి, కోర్టుకెళ్లి భంగపడిందన్నారు. చివరికి బడ్జెట్ సమావేశాల తేదీ కూడా మార్చుకునే ఆలోచన చెయ్యాల్సి వచ్చిందని విజయశాంతి చెప్పారు. మరీ ముఖ్యంగా గవర్నర్‌ను విమర్శించొద్దన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని లాయర్ దుష్యంత్ దవే చెప్పాల్సి రావడం అత్యంత దురదృష్టకరమన్నారు. పదే పదే గవర్నర్‌ను ఎలా అవమానించాలా... అనే ధ్యాస తప్ప ఈ సర్కారుకి మరో పనిలేదని స్పష్టమైందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై సీ-ఓటర్ ఇండియా టుడే నిర్వహించిన సర్వే వెల్లడించిన బెస్ట్ సీఎం జాబితాలో కేసీఆర్ సోదిలో కూడా లేకుండా పోయారని రాములమ్మ ఎద్దేవా చేశారు.

కొంత కాలంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు, ప్రభుత్వానికి మధ్య దూరం పెరగడంతో గవర్నర్ చర్యలపై ప్రభుత్వం ఏకంగా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ నుంచి అనుమతి రాకపోవడమే సర్కారు నిర్ణయానికి కారణమైంది. రాష్ట్ర శాసనసభ సమావేశాలు మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 3న బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉన్నందున.. అనుమతి కోరుతూ ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ పంపింది. అయితే గవర్నర్ తమిళిసై మాత్రం ఇప్పటికీ అనుమతి తెలపలేదు. పైగా గవర్నర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఒక రిటర్న్ కమ్యూనికేషన్ వెళ్లింది. బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని, అందుకు సంబంధించిన కాపీ తమకు పంపారా? లేదా? అని గవర్నర్ కార్యాలయం సర్కారును కోరింది.

దీనిపై ప్రభుత్వం స్పందించలేదు. దాంతో గవర్నర్ కూడా అనుమతి విషయంలో నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు ఫిబ్రవరి 3 సమీపిస్తుండటంతో సర్కారు ఉక్కిరిబిక్కిరి అవుతోంది. చివరికి న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవేను అందుకోసం రంగంలోకి దించింది.

# విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

## -నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి

నల్లగొండ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించినటువంటి తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను మంగళవారం నాడు కలెక్టర్ గారి ఛాంబర్ లో నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని వారి యొక్క తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఐఏఎస్,ఐపీఎస్ లు అయ్యే విధంగా ప్రోత్సహించాలని విద్యార్థి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లకు, బీసీ గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే వారికి సొంత బిల్డింగులు నిర్మించి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల యొక్క మేస్చార్జీలు కూడా పెంచాలని చెప్పేసి కలెక్టర్ గారిని విన్నవించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారింగుల నరేష్ గౌడ, రజక సంఘం నాయకులు శెట్టిపల్లి యాదగిరి, రామన్న గౌడ్, శివ కుమార్,మండల యాదగిరి యాదవ్, సతీష్ కుమార్,చెన్నయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సరి కొత్తగా సర్కార్ పాఠశాలలు.



ములుగు , జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 13 పాఠశాలలు 1. 19 కోట్లతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన పాఠశాల భవనాలు, కార్పొరేటర్ ను తలపించేలా మొదటి విడత పాఠశాలలు గ్రామాలకే తలమానికంగా ఉన్న సకల వసతుల నాణ్యమైన చదువులు కోసం నేడు ముస్తాబైన మన ఊరు మనబడి పాఠశాలలు.

నాడు అరకొర వసతులతో సర్కారు బడులు, నేడు సకల వసతులు సరికొత్త రూపురేఖలతో కార్పొరేట్ ధీటుగామన ఊరు మన బడి తో సరికొత్త హంగులను అద్దుకున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 125 ప్రభుత్వ పాఠశాలలు మొదటి దశలో ఎంపిక కాగా నేటి వరకు 13 పాఠశాలలు సర్వాంగ సుందరంగా ముస్తాబైనట్లు జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు.

జిల్లాలో విద్యాభివృద్ధి ధ్యేయంగా విద్యార్థులకు పాఠశాల భవనాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో అదనపు తరగతి గదులు అధునాతన మరుగుదొడ్లు మూత్రశాలలు తాగునీటి వసతి కిచెన్ షెడ్లు వాకింగ్ ట్రాకులు గ్రీనరీ డ్యూయల్ డెస్కు బ్లాక్ బోర్డులు డిజిటల్ క్లాస్ రూమ్స్ లైబ్రరీ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ ఫర్నిచర్ సమకూర్చుకున్నాయి.

నూతన భవన నిర్మాణాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా శిథిల వ్యవస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల భవన నిర్మాణాలు పునర్నిర్మానాలు చేసి సుమారు జిల్లాకు 125 పాఠశాల గాను 26.5కోట్లు రూపాయలతో మంజూరు కాగా అందులో 13 పాఠశాలలో పూర్తయి అందుబాటులోకి వచ్చియని కలెక్టర్ తెలిపారు.

ఏటూర్ నాగారం మండలంలో ఆకుల వారి ఘనపురం ప్రాథమిక పాఠశాల, ఏటూర్ నాగారం ప్రాథమిక పాఠశాల, గోవిందరావుపేట్ మండలకేంద్రంలో ప్రాథమిక పాఠశాల ,కన్నాయిగూడెం మండలంలో ప్రాథమిక పాఠశాల గుర్రేవుల, మంగపేట మండలం ప్రాథమిక కోన్నంత పాఠశాల బాలన్న గూడెం, ములుగు మండలం ప్రాథమిక పాఠశాల మల్లం పల్లి, తాడ్వాయి మండలం ప్రాథమిక పాఠశాల ఇంద్ర నగర్, వెంకటాపూర్ మండలం ప్రాథమిక పాఠశాల బూరుగు పేట, వెంకటాపూర్ మండలం ప్రాథమిక పాఠశాల ఇంచెన్చెరువు పల్లి, వెంకటాపురం మండలం ప్రాథమిక పాఠశాల నాయకుల గూడెం, వెంకటాపురం మండలంలో ప్రాథమిక పాఠశాల ఆర్ఆర్ పురం కాలనీ, వాజేడు మండలం ప్రాథమిక పాఠశాల బొల్లారం ప్రాథమిక పాఠశాల రామాపురం పాఠశాల భవనాలు నేటి వరకు అన్ని సౌకర్యాలతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా సర్వంగా సుందరంగా ముస్తాబయి విద్య అభివృద్ధి కోసం అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ వివరించారు.

# జగన్ పాలనలో వ్యవసాయం మూతపడింది : సోమిరెడ్డి

అమరావతి జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్) సీఎం జగన్ ప్రభుత్వంపై టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో వ్యవసాయం మూతపడిందన్నారు. ఇవాళ ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. సీబీఐ విచారణతో రైతుల గురించి పట్టించుకునే తీరిక వ్యవసాయ శాఖ మంత్రికి సోమిరెడ్డి మండిపడ్డారు. రైతు ఆత్మహత్యల్లో ఏపీ మొదటి స్థానంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు రూ.60వేల కోట్లు నష్టపోయారని ఆరోపించారు. ఏపీలో రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలు నిలిపేశారని ఆయన పేర్కొన్నారు. టీడీపీ స్టీరింగ్ కమిటీ రైతుల సమస్యలపై రూపొందించిన నివేదికను వ్యవసాయశాఖ కమిషనర్‌కు అందిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు.

# ఏపీ రాజధాని విశాఖ .. సీఎం జగన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు

న్యూఢిల్లీ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఏపీ రాజధాని పై సీఎం జగన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఇన్వెస్టర్ల సదస్సు లో ఏపీ రాజధాని విశాఖ అంటూ జగన్ స్పష్టం చేశారు. ఏపీ మూడు రాజధానులపై సుప్రీం కోర్టు లో విచారణలో ఉన్న సమయంలోనే కాబోయే రాజధాని విశాఖకు రావాలని ఇన్వెస్టర్లను కోరారు. తాము త్వరలోనే విశాఖకు మారబోతున్నామని చెప్పారు.అయితే జగన్ ప్రకటనను న్యాయనిపుణులు తప్పుపడుతున్నారు. కోర్టు విచారణలో ఉండగానే విశాఖను రాజధానిగా ఎలా భావిస్తారని ప్రశ్నిస్తున్నారు. జగన్ వ్యాఖ్యలు కోర్టు ధిక్కారణ కిందకు వస్తాయని న్యాయనిపుణులు తెలిపారు. నేడు సుప్రీం కోర్టులో అమరావతిపై విచారణ జరుగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.కాగా... అమరావతి రాజధానికి సంబంధించి ఏపీ హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పులో "2014 ఆంధ్రప్రదేశ్ పునఃర్విభజన చట్టం ప్రకారం రాజధాని అమరావతిగా ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేశాక దానిపై మరోసారి తీర్మానం చేసేందుకు లెజిస్లేటివ్ కాంపటెన్సివ్ లేదు" అని స్పష్టం చేసింది. దీంతో పాటు రాజధాని రైతులు33వేల573 ఎకరాలు ఇచ్చిన సమయంలో రైతులకు, సీఆర్డీవోకు మధ్య రద్దు పరచడానికి వీలులేని ఒప్పందం జరిగిందని పేర్కొంది. ఈ ప్రకారం రైతులకు ఇచ్చిన హామీని ఎలా విస్మరిస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై శాసనసభకు లెజిస్లేటివ్ కాంపెటెన్సివ్ లేనందున స్టే ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే సుప్రీం కోర్టు కూడా దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. త్రిసభ్య ధర్మాసనంలో 250 మంది వాదప్రతివాదులను అందరినీ కూడా కౌంటర్ వేయాల్సిందిగా సుప్రీం ఆదేశించింది. సుప్రీం కోర్టు స్టే ఇవ్వకుండా... రాష్ట్ర హైకోర్టు తీర్పు అమలులో ఉన్న సమయంలో రాష్ట్ర రాజధానిని విశాఖకు మారుస్తామని ఎలా ప్రకటిస్తారంటూ జగన్‌ను న్యాయనిపుణులు ప్రశ్నిస్తున్నారు. సీఎం వ్యాఖ్యలపై రాజధాని రైతులు కూడా తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

# ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపూకు జీవిత ఖైదు

## -గాంధీనగర్‌లోని సెషన్స్ కోర్టు తీర్పు

గాంధీనగర్ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆశ్రమంలో నివసిస్తున్న మహిళపై అత్యాచారం చేసినట్టు రుజువైన కేసులో ఆధ్యాత్మిక గురువు ఆశారాం బాపూ పై గాంధీనగర్‌లోని సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది. జీవిత ఖైదు విధించింది. ఆయన ఆశ్రమంలో శిష్యురాలిగా ఉన్న తనను అక్రమంగా నిర్బంధించి 2001 నుంచి 2006 మధ్య పలుమార్లు అత్యాచారం చేసినట్టు సూరత్‌కు చెందిన మహిళ ఆరోపించింది. దీనిపై 2013లో ఆయనతో పాటు మరో ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన కోర్టు తగిన ఆధారాలు లేకపోవడంతో ఆశారాం బాపూ భార్య సహా మిగిలిన వారిని నిర్దోషులుగా ప్రకటించింది. మరో అత్యాచారం కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపూ ప్రస్తుతం రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలులో ఉన్నారు.

ఆశారాం బాపూ గతంలో అధ్యాత్మిక గురువుగా ఎందరో శిష్యులను సంపాదించుకున్నారు. దేశ విదేశాల్లో కేంద్రాలను స్థాపించారు. చివరకు ఇలా కటకటాలపాలయ్యారు.

# జీడీపీ బాగుంటే జీతాలు ఎందుకు ఇవ్వడం లేదు? :అచ్చెన్నాయుడు

అమరావతి జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వైసీపీ ప్రభుత్వం పై టీడీపీ సీనియర్ నేత కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. లోకేష్ పాదయాత్ర సునామీలా కొనసాగుతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇవాళ ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు.

పాదయాత్రకు తమకు తామే రక్షణ కల్పించుకుంటామన్నారు. వాస్తవాలు మాట్లాడితే కొన్ని కుక్కలు మొరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడీపి బాగుంటే జీతాలు ఎందుకు ఇవ్వడం లేదు? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. తప్పుడు హామీలతో జగన్ సీఎం అయ్యారని విమర్శించారు. సీబీఐ విచారణతో నిజమైన ముద్దాయి జైలుకెళ్లే రోజులు దగ్గర పడ్డాయని వ్యాఖ్యానించారు. అవినాష్‌రెడ్డి ని సీబీఐ పిలిచినప్పటి నుంచి జగన్‌రెడ్డికి నిద్ర పట్టడం లేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జోలికొస్తే సహించం

## - బీఎస్సీ ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్

## - ఆధిపత్య కుల పార్టీలలో కీలుబొమ్మలుగా బహుజన నాయకులు

## - ఓట్లు మావి.. చీల్చేది మీరు

## - బహుజన ఓట్లు బీఎస్సీతోనే




ఖమ్మం, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): తమ నాయకుడు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జోలికొస్తే సహించేది లేదని బీఎస్పీ ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గువ్వల బాలరాజు అనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, తమ నాయకుడు ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ, రాజ్యాంగం ఇచ్చిన అవకాశంతో ఎమ్మెల్యేగా ఎన్నికై పదవిని అనుభవిస్తున్న గువ్వల బాలరాజు, రాజ్యాంగమే మేనిఫెస్టోగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీని, బీఎస్పీ చీఫ్ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ని విమర్శించడం హేయమైన చర్య అన్నారు.

ఆదిపత్య కుల పార్టీలలో ఉన్న బహుజన ప్రజాప్రతినిధులు కేవలం సమాజంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బహుజన నాయకులను విమర్శించడమే వారి కర్తవ్యంగా చేసుకోకూడదని సూచించారు. అన్ని పార్టీలూ బహుజన ఓటు బ్యాంకును చీల్చి, బహుజనులపై పార్టీల ముద్రవేస్తూ ఉన్న సమయంలో మన ఓటు మనకే అనే నినాదంతో పనిచేస్తున్న బీఎస్పీ పార్టీని, ఎవరి ఓట్లో చీల్చే పార్టీగా చిత్రీకరించాలని ప్రయత్నించడం నీతిమాలిన చర్య అన్నారు. సమాజంలో బ్రతుకుతున్న ప్రజలందరికీ వారి, వారి దామాషా ప్రకారం బడ్జెట్లో కేటాయింపులు ఉండాలని, అందరికీ సమాన అవకాశాలు ఉండాలని పోరాడే పార్టీ బీఎస్పీ పార్టీ అన్నారు. కుల, మతాలకు అతీతంగా భారత రాజ్యాంగమే మార్గదర్శిగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీని, బ్రాహ్మణ ఆధిపత్యమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ పార్టీతో ఒక్కటి చేయాలని చూడడం అనేది బీఆర్ఎస్ పార్టీ యొక్క కుట్ర పూరిత చర్య అన్నారు. ఇప్పటికైనా బహుజన ప్రజా ప్రతినిధులను కీలుబొమ్మలుగా, బహుజన నాయకులను విమర్శించేందుకే కాకుండా వారి నియోజక వర్గాలలో ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో మమేకయ్యేలా చేస్తే బాగుంటుందని కేసీఆర్ కు ఆయన సలహా ఇచ్చారు. డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగాన్ని త్యాగం చేసి బహుజనుల సంక్షేమం కోసం అహర్నిషలూ పనిచేస్తుంటే, బహుజన సమాజం తన వెంట నడుస్తున్నారనే అక్కసుతోనే అధికార పార్టీ ఈ విదమైన దుశ్చర్యలకు దిగిందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బెహన్జీ కుమారి మాయావతి కాళ్లు మొక్కి ఆమె గొప్పతనాన్ని కొనియాడిన కేసీఆర్, తన ప్రసంగాలలో కాన్షిరాం పేరును గొప్పగా పలికిన కేసీఆర్, ఈ రోజు కాన్షిరాం నిర్మించి, మాయావతి చేత నడుపబడుతున్న పార్టీని తక్కువ చేసి తన నాయకులచే మాట్లాడించడం అనేది తన విజ్ఞతను ప్రతిబింబింపచేస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజం డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తో నడవడానికి సిద్ధంగా ఉందనేది నిజమని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని, తనకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతివారిపై కేసులు పెడుతూ, ప్రజలను, నాయకులను భయభ్రాతులకు గురిచేసి రాజకీయ లబ్ధిపొందాలని చూడడం కేసీఆర్ యొక్క అమాయకపు చర్యగా పొల్చారు. బహుజనులు కేసులకు భయపడితే, తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించి, కేసుల పాలైంది బహుజనులు కాదా అని గుర్తుచేశారు. బహుజన ఉద్యమాన్ని కేసులతో అణచివేయలేరని, ఇంకా ఇటువంటి చర్యలు పునరావృతమైతే తమ సత్తా ఎంటో చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ బాణోతు రజిని, జిల్లా ఇసి మెంబర్ కొమ్ము ప్రసాద్, 4 వ డివిజన్ అధ్యక్షులు పెసరమల్లీ రవీందర్ లు పాల్గొని తమ నాయకుడి జోలికొస్తే ఎంతకైనా తెగిస్తామని ముక్తకంఠంతో హెచ్చరించారు.

# పోడు భూముల పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలి:కలెక్టర్



ఖమ్మం, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): పోడు భూముల పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్యలకు పరిష్కారం లభించనుందని అన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, గ్రామ సభలు తదితర పకడ్బందీ కార్యాచరణ చేసి, అర్హులైన వారికి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోడు భూములకు సంబంధించి జిల్లాలో 10 మండలాలకు చెందిన 94 గ్రామ పంచాయతీల్లోని 132 ఆవాసాల నుండి దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 9,507 దరఖాస్తులు 25,515 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు రాగా, ఇతరుల నుండి 8,980 దరఖాస్తులు 17,678 ఎకరాలు, మొత్తంగా 18,487 దరఖాస్తులు 43,193 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు వచ్చాయన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే, విచారణ అనంతరం గ్రామ సభలు నిర్వహించి, తీర్మాణం చేపట్టి, అట్టి తీర్మానాలు డివిజన్ స్థాయిలో ఎస్డిఎల్సి పంపుట, అక్కడ ఆమోదం తదుపరి, జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీకి సిఫారసు చేయుట జరుగునని ఆయన అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 6,795 దరఖాస్తులు, 13,560 ఎకరాలపై, అదనపు ప్యాచుల కొరకు 2,588 దరఖాస్తులు 2,074.23 ఎకరాలకు గ్రామ సభ నిర్ణయాలు పూర్తయ్యాయన్నారు. డివిజన్ స్థాయి కమిటీచే 3,249 దర్ఖాస్తులకు గాను 4,232.15 ఎకరాలకు సిఫారసు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో డివిజన్ స్థాయి కమిటీచే సిఫారసు అయిన దరఖాస్తులపై చర్చించి, సభ్యుల అభిప్రాయాలను నమోదుచేశారు. అభ్యంతరాలుంటే పరిశీలించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూలంకషంగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అన్నారు. సమావేశంలో భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ మాట్లాడుతూ, ఎస్డిఎల్సిచే సిఫారసు చేయబడిన దరఖాస్తులకు సంబంధించి జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీలో చర్చించినట్లు తెలిపారు. డివిజన్ స్థాయి కమిటీచే, కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 22 ఆవాసాల నుండి 684 దర్ఖాస్తులకు సంబంధించి 693.48 ఎకరాలు, ఖమ్మం డివిజన్ పరిధిలో 83 ఆవాసాల నుండి 3,249 దరఖాస్తులకు సంబంధించి 4,232.15 ఎకరాల్లో హక్కు పత్రాలకు సిఫారసు అయినట్లు తెలిపారు. మిగులు ఆవాసాలకు సంబంధించి డివిజన్ స్థాయి కమిటీ సమావేశాలు చేపట్టి, తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాల జారీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణ నాయక్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శ్రీనివాసులు, అటవీ అభివృద్ధి అధికారులు ప్రకాష్ రావు, మంజుల, ఎఫ్ఆర్వో రాధిక, రఘునాథపాలెం, సింగరేణి, ఏన్కూరు జెడ్పిటిసి లు మాలోతు ప్రియాంక, వాంకుడొతు జగన్, బానోతు బుజ్జి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రానికి సమ్మక్క సారక్క నామకరణం చేయాలి



ములుగు , జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రానికి సమ్మక్క సారక్క నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు వెంకటాపూర్ మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎస్టి ఎంప్లాయిన్ అసోసియేషన్ స్టేట్ సలహాదారులు మండలి డైరెక్టర్ కేతిరి క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయవలసిందిగా ఆయన ఈరోజు వెంకటాపూర్ మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ అన్నారు ఇతర జిల్లాలకు దేవతల పేర్లు పెట్టిన కేసీఆర్ ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయకపోవడం చాలా ఆశ్చర్య దగ్గర విషయమని ఆయన అన్నారు ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ 2013లో తెలంగాణ ఉద్యమ సమయంలో ములుగు వచ్చిన సందర్భంగా సమ్మక్క సారక్క దయవల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ములుగు కేంద్రంగా సమ్మక్క సారక్క జిల్లా చేస్తానని హామీ ఇచ్చినారు ఇచ్చిన హామీని తుంగలో తొక్కినారని ఆయన అన్నారు రెండవ తేదీన సమ్మక్క సారక్క సన్నిధిలో దీక్ష నిర్వహిస్తున్నామని ముంజలు బిక్షపతి గౌడ్ అన్నారు గిరిజన యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు తాత్కాలికంగా వై టి సి భవనంలో జాకారం వద్ద తరగతులు ప్రారంభించాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు ఈ కరపత్ర ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు నామిండ్ల రాజు జూపాక రవి ఆనందం అన్నబోయిన సదానందం ఓడ మహేష్ మల్లేష్ దిగిని కుమారస్వామి తదితరులు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది

# జలకిచ్చిన హామీలు మరచినందుకే ముందస్తు అరెస్టులు

### -మంత్రి కెటీఆర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టుపై కోమటిరెడ్డి ఫైర్




కరీంనగర్ జనవరి 31(నేటినిజం ప్రతినిధి): మంత్రి కేటీరామారావు కరీంనగర్ పర్యటన సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చనందున నిలదీస్తారని పోలీసులచే ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఇరవై నాలుగు గంటలు నల్లా నీళ్ళు ఇస్తామని అట్టహాసంగా మంత్రి కేటీ రామారావుచే ప్రారంభించి పదినెలలవుతుంది

అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని పేర్కొన్నారు. నగరంలో ఏ ఒక్కరికీ డబుల్ బెడ్రూం ఇళ్ళిచ్చిన పాపాన పోలేదన్నారు. రోడ్లు భవనాల అతిథి గృహాన్ని కూల్చివేసి ఆ శాఖకు సంబంధం లేకుండా చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ ను మస్కా కొట్టడానికి కేసిఆర్ పేరు వచ్చే విధంగా కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ అని పేరు పెట్టారని ఆరోపించారు. గెస్ట్ హౌస్ ను కమర్శియల్ గా కాకుండా అందరికి అందుబాటులోకి తేవాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, లింగపల్లి బాబు, ఎం డి చాంద్, పొరండ్ల రమేష్, కీర్తి కుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షెహెన్స, అష్రాఫ్, ఇమామ్, కమల్, సోహెల్ తది తరులు ఉన్నారు.

# ముజీబ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - డాక్టర్ గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం లోని కొనరావుపేట్ మండలం బావుసాయిపేట్ గ్రామంలో ఇటీవలే జరిగిన సయ్యద్ ముజీబ్ అనే వ్యక్తి ఆటో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ గోలి మోహన్ మంగళవారం సయ్యద్ ముజీబ్ నివాసానికి వెళ్లి అతని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది చాలా నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఈ నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆయన వెంట గ్రామ ప్రజలు, ఆటో యూనియన్ సభ్యులు యువకులు పాల్గొన్నారు

# గవర్నర్లను వివాదాల్లోకి లాగవద్దు..

### -ఆ వ్యవస్థకు గౌరవం ఇవ్వాలి

### -వేరే ఆలోచనలు ఉంటే పార్లమెంటులో చర్చించి రాజ్యాంగ సవరణ చేయాలి

### -హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

విశాఖపట్టణం జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణలో అంతా తనదే సాగాలని.. తన అనుమతి లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టడానికి వీల్లేదని తెలంగాణ గవర్నర్ తమిళిసై భీష్మించారు. తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు ఎక్కి షాకిచ్చింది. ఇంతటి వివాదాల సమయంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. గవర్నర్లను వివాదాల్లోకి లాగవద్దని.. ఆ వ్యవస్థకు గౌరవం ఇవ్వాలని.. నాయకులకు ఇంకేవైనా ఆలోచనలు ఉంటే పార్లమెంటులో చర్చించి రాజ్యాంగ సవరణ చేయాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. గవర్నర్లపై వివాదాల గురించి ప్రశ్నించగా.. కావాలనే సృష్టిస్తున్నారని దత్తాత్రేయ ఖండించారు. గవర్నర్ల కు పరిపాలనలో జోక్యం చేసుకునే అధికారం లేదని.. బడ్జెట్ విషయంలో కూడా ఏమీ చేయలేరని తెలిపారు.ఏపీలో ఉద్యోగులకు సకాలం లో జీతాలు ఇవ్వడం లేదని ఇటీవల ఉద్యోగుల సంఘం నేతలు గవర్నర్ ను కలిసిన సందర్భంగా ఉద్యోగులు ఇచ్చిన వినతిని ప్రభుత్వానికి పంపడం మినహా గవర్నర్ ఇందులో చేయగలిగిం దేమీ లేదన్నారు. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు ఉన్నతాధికారులు కూర్చొని సమన్య పరిష్కరించుకోవాలని దత్తాత్రేయ సూచించారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం ద్వారా భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని దత్తాత్రేయ సూచించారు. విద్యకు శాస్త్రీయ కోణం నైపుణ్యం నైతిక విలువలు తప్పనిసరిగా ఉండాలన్నారు. టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందుతోం దని.. ఇన్నోవేషన్ పరిశోధనలకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై మైనారిటీ గురుకులాల్లో చేర్పించండి

### - ఎంఐఎం మహిళా కోఆప్షన్ సభ్యురాలు, కార్పొరేటర్ విస్తృత ప్రచారం



కరీంనగర్ జనవరి 31(నేటినిజం ప్రతినిధి): ముస్లిం బాల, బాలికల ఉజ్వల భవిష్యత్ కోసం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న మైనారిటీ గురుకులాల్లో చేర్పించి వారి భవితకు బంగారు బాటలు వేయాలని ఎంఐఎం పార్టీ కోఆప్షన్ సభ్యురాలు రాఫీయ సుల్తాన కోరారు. మైనార్టీ గురుకులం బాలికల-2 పాఠశాల ప్రిన్సిపాల్ నీలవేణి, మరో కార్పొరేటర్ షాకీరా అంజూమ్ లతో కలిసి, నగరంలోని 47వ డివిజన్ అమెర్ నగర్లో మధు గార్డెన్ వెనకాల ముస్లిం బాల, బాలికల క్యాంపును సందర్శించారు. వారి తల్లిదండ్రులకు మైనారిటీ గురుకులాల్లో తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు సంబంధించినటువంటి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఫియ సుల్తానా మాట్లాడుతూ మైనారిటీ గురుకులాల్లో పేద ముస్లింలకు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక హంగులు, వసతులతో కూడిన సౌకర్యాలను కల్పిస్తూ.. ప్రతి సంవత్సరం ఒక విద్యార్థికి సుమారు లక్ష ఇరవై వేల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. ప్రతి ముస్లిం విద్యార్థి మైనారిటీ గురుకులంలో విద్యను అభ్యసించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని మైనారిటీ గురుకులాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# కరీంనగర్లో హాజ్ హౌస్ నిర్మాణానికి నిధులు కేటాయించండి

### -హజ్ కమిటీ క్రియాశీలక సమావేశంలో సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రతిపాదన




కరీంనగర్ జనవరి 31(నేటినిజం ప్రతినిధి): ఉత్తర తెలంగాణకు గుండెకాయ అయినటువంటి కరీంనగర్ నగరంలో మినీ హాజ్ హౌజ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు. ఈమేరకు హైదరాబాద్ హజ్ హౌజ్ లో.. జరిగిన హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశంలో పై ప్రతిపాదనలు చేసినట్లు..ఎంఐఎం అధినేత, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఈప్రకటన చేసినట్లు తెలిపారు.

హజ్ కమిటి చైర్మన్ సలీం, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసిఉల్లాహ్ ఖాన్, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మేరాజ్, కౌసర్ మొహియుద్దీన్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఈవో బాబా షఫీయుల్లా లు పాల్గొన్న ఈసమావేశంలో..గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. హైదరాబాద్ తర్వాత సిద్దిపేటలో మినీ హజ్ హౌజ్ ఉందని జహీరాబాద్ లో హజ్ హౌజ్ నిర్మాణానికి ప్రభుత్వానికి రూ.కోటి మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో, కరీంనగర్ తో పాటు ముస్లింలు మెజార్టీ గా ఉన్న జిల్లా కేంద్రాలలో సైతం మినీ హజ్ హౌజ్ నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని ప్రతిపాదనలు చేశామని, ఇందుకు హజ్ కమిటీ సభ్యులు.. చైర్మన్ అంగీకరించారన్నారు. కరీంనగర్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ల సహకారంతో.. భూమిని సేకరించి అందులో మినీ హజ్ హౌజ్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. 2023 హజ్ యాత్రకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణతోపాటు హజ్ హౌజ్ ఎదుట ఉన్న రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ ను అద్దెకు తీసుకొని యాత్రికులతో పాటు వారి వెంట వచ్చే వారికి ఉచిత భోజన సదుపాయం కల్పించాలని, హజ్ కమిటి సభ్యుల కోసం ఒక చాంబర్, సెంట్రల్ హజ్ కమిటి సభ్యులు రాష్ట్రంలో పర్యటించినప్పుడు వారికి వసతి సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా చాంభర్ లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాల హజ్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ..



రాజన్న సిరిసిల్ల, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమలో ఘనంగా మంగళవారం ఎల్లమ్మ బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిద్ధోగం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం మహిళలు డప్పు చప్పులతో ఊరేగించి ఎల్లమ్మ తల్లికి ఇంటికొక బోనాన్ని సమర్పించారు. సిద్ధోగం కార్యక్రమంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. బైండ్ల వారి నృత్యాలు అలాగే ఎస్సీ సామాజిక సంఘం వారు ఇంటికొక బోనాన్ని మాతమ్మ తల్లికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి న్యాత విజయ జార్జి .గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్ గౌడ్. కాసారపు గంగాధర్ గౌడ్. బుర్ర వెంకట్ గౌడ్. రవీందర్ గౌడ్. రామస్వామి గౌడ్. శంకర్ గౌడ్. పల్లి మల్లేశం. తాళ్లపల్లి కాశీనాథం. కొండ సత్తయ్య.కాసరపు రాము లు.గౌతమ్. శ్రావణ్. పల్లి రాజు ప్రశాంత్. పల్లి రాములు. బొడిగె కాశినాథం. వికృతి ఎల్లయ్య. కొండ రాములు. కాసారపు లక్ష్మీరాజం. బుర్ర శ్రీనివాస్ గౌడ్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు, కాసరపు లక్ష్మరాజం కుటుంబం ఏడంతస్తుల బోనాన్ని ఎల్లమ్మకు సమర్పించారు. రాత్రి గావుపట్టే కార్యక్రమం. సిద్దుల వేషాలు. నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఐదు రోజుల పాటు జరిగిన సిద్ధోగం జరిగింది,

# పార్లమెంటులో బీసీల కులగణన పై చర్చించండి

### -ఏపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన కర్రి వేణుమాధవ్



న్యూ ఢిల్లీ జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూస్); పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జి కర్రి వేణుమాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎయిర్పోర్టులో కలిసిన వేణుమాధవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బీసీ ఉద్యమాలకు ఆయుధంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు 45 సంవత్సరాల ఉద్యమ పోరాటయోధుడు ఆర్ కృష్ణయ్య రాజ్యసభ ఇచ్చి భవిష్యత్తు బీసీ తరాలకు రాజ్యాధికారం సాధించే దిశగా చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం సహకరించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి కర్రి వేణుమాధవ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సెక్షన్ లో వైఎస్ఆర్సిపి తరఫున పార్లమెంటు ఫ్లోర్ లీడర్ విజయ సాయి రెడ్డి బీసీల కులగణన చేపట్టాలని అంశాన్ని చేర్చాలని అడగడం బీసీల పట్ల వైఎస్ఆర్సిపి కున్నటువంటి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని కర్రి వేణుమాధవ్ ముఖ్యమంత్రి తో అన్నారు ఈ సందర్భంగా విద్య వ్యవస్థలో వస్తున్న అనేక మార్పులకు ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో అభినందనలు వెలువెత్తుతున్నాయని బడుగు బలహీన వర్గాల వారికి నామినేటెడ్ పదవుల్లో 50% ఇవ్వడం గొప్ప విషయం అని వేణుమాధవ్ తెలియజేశారు

# 18 వ వార్డ్ ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్-రామతీర్థపు మాధవి రాజ




రాజన్న సిరిసిల్ల, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ లోని18వ వార్డ్ (ఆర్యవైశ్య సత్రం) లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోలేని పేద మధ్యతరగతి ప్రజల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు అనే ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని మన వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే రమేష్ బాబు సూచనలతో పలు వార్డులలో సెంటర్లు ఏర్పాటు చేసుకొని ప్రజల వద్దకే వెళ్లి వారిని సెంటర్ వద్ద తీసుకువచ్చి కంటి పరీక్షలు జరపడం జరిగిందని పట్టణంలో దాదాపు నాలుగు ఐదు వార్డులలో ప్రజలకు కంటి పరీక్షలు చేయడం పూర్తయిందని.వార్డులలో ప్రజల నుండి మంచి స్పందన లభించిందని అన్ని వార్డులలో ప్రతి ఒక్క వార్డులో ఐదు రోజులపాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు జరపబడతాయని అవసరమైన వారికి అద్దాలు మరియు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్ కొండ పావని నర్సయ్య వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఆర్పీలు, తదితరులు ఉన్నారు.

# నిఖచ్చి వార్తా ప్రసారాల ప్రసారం అభినందనీయం

### - ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రూలింగ్ 1 టీవి న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

### - టియూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి




ఖమ్మం, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): నిఖచ్చిగా వార్త ప్రసారాలను ప్రసారం చేస్తున్న రూలింగ్ వంటివి న్యూస్ ఛానల్ భవిష్యత్తులో అంచలంచెలుగా ఎదగాలని, టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో రూలింగ్ 1టీవీ న్యూస్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.. ఛానల్ ద్వారా ప్రజలకు సమాచారం అందింపజేస్తూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ... బారాస పార్టీ కార్యక్రమాలు, ఇతర వార్తలు సమగ్ర సమాచారాలతో ప్రజలను చైతన్యవంతులుగా చేస్తునీదని వారన్నారు.. ఛానల్ యాజమాన్యం, చైర్మన్. టీయూడబ్ల్యూజే(టిజేఎఫ్)యూనియన్, ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కే. జానిపాషాను వారు ప్రత్యేకంగా అభినందించారు.. అదేవిధంగా చానల్ మొదటి సంవత్సరమును పూర్తి చేసుకుని దిగ్విజయంగా రెండవ సంవత్సరంలో అడుగు పెట్టిన రూలింగ్ 1 టీవి న్యూస్ యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు. గుద్దేటి.రమేష్ బాబు,

ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి గోపి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, రోశిరెడ్డి, లక్ష్మణ్, నల్లమోతు శ్రీనివాస్, మల్సూర్, శ్రీనివాస్, బండి కుమార్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ




రాజన్న సిరిసిల్ల, జనవరి 31: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత శిబిరాలను అధిరోహించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. గురువారం వేములవాడ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆధ్వర్యంలోపరీక్ష పై చర్చ మరియు ఎగ్జామ్స్ వారియర్స్ ఆర్ట్ కాంపిటీషన్ ను వేములవాడ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లోజాతీయ సమైక్యత జాతీయవాదం అన్న అంశం పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువుతూనే సమాజంలో విలువలు గుర్తింపు వస్తుంది అన్నారు.ఇందులో విద్యార్థిని విద్యార్థులు జాతీయ సమైక్యత ఉట్టిపడేటట్లు అనేక వర్ణ చిత్రాలను గీయడం జరిగింది. ఆ చిత్రాలు ఎంతోకనువిందును గొలిపాయి. చిత్రలేఖనంలో అద్భుతమైన ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆయన ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిలో దాగి ఉన్న సృజనాత్మకతను బయటపెట్టినందుకు వారిని అభినందించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజధానిపై ఏం చేసినా చట్టబద్ధత ఉండాలని..

# జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించనని అంటూనే స్పందించిన ఉండవల్లి

అమరావతి జనవరి 31 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ఏపీ మూడు రాజధానులపై సుప్రీంకోర్టు లో విచారణ జరుగుతుండగానే.. కాబోయే రాజధాని విశాఖకు రావాలని ఇన్వెస్టర్లను సీఎం వైఎస్ జగన్ కోరడంపై పెద్ద చర్చే నడుస్తోంది. ఈ వ్యాఖ్యలను న్యాయ నిపుణులు తప్పబడుతుండగా.. మేథావులు, రాజకీయ ప్రముఖులు ఘాటుగా స్పందిస్తున్నారు. ఇప్పటికే పలువురు ప్రముఖులు స్పందించగా.. తాజాగా మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. జగన్ వ్యాఖ్యలపై అసలు స్పందించనంటూనే రియాక్ట్ అయ్యారు ఉండవల్లి. రాజధానిపై ఏం చేసినా చట్టబద్ధత ఉండాలని.. జగన్ చేసిన వ్యాఖ్యలు సున్నితమైన అంశమన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశం కాబట్టి తాను స్పందించనని ఒక్కమాటతో ముగించేశారు ఉండవల్లి.

### కేంద్రానిదే బాధ్యత..!

ఇదే ప్రెస్మీట్ వేదికగా పలు విషయాలు ఉండవల్లి పంచుకున్నారు. 'పోలవరం ప్రాజెక్టుపై కేవీపీ దాఖలు చేసిన పిల్లో నేను ఇంప్లీడయ్యాను. 2017 నుంచి విచారణకు కోర్టులో రాలేదు. చీఫ్ జస్టిస్ నాట్ బిఫోర్ మీ అని విచారణ నుంచి తప్పుకున్నారు. ఛత్తీస్గడ్ తరపున అడ్వకేట్ జనరల్గా పోలవరం ప్రాజెక్ట్ తరపున వాదనలు వినిపించానని బెంచ్ నుంచి తప్పుకున్నారు. వేరే బెంచ్కి బదిలీ చేస్తున్నట్లు సీజే చెప్పారు. మేం దాఖలు చేసిన పిటిషన్పై వినడానికి ఏడేళ్లు సమయం పట్టింది. రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్నాం. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం డబ్బులు ఇవ్వడం లేదు. సెక్షన్ 90 ప్రకారం ప్రాజెక్ట్ పూర్తి చేయల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది' అని ఉండవల్లి చెప్పుకొచ్చారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.